క్లుప్తంగా

వాహన యజమానులకు షోకాజ్ నోటీసులు

అశ్వారావుపేటరూరల్: వాహనాలకు సంబంధించిన పన్ను బకాయిలను తక్షణమే చెల్లించాలని అశ్వారావుపేట రవాణా శాఖ అధికారులు టి.జైపాల్‌రెడ్డి, బి.కిషోర్ బుధవారం వాహన యజమానులకు షోకాజు నోటీసులను జారీ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రవాణా శాఖకు చెల్లించాల్సిన త్రైమాసిక పన్ను బకాయిలు అధిక మొత్తంలో ఉన్నాయని, వీటిని ఆయా బాధ్యులు సకాలంలో చెల్లించాలని అన్నారు. పన్ను బకాయిల వసూళ్ల కోసం స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తామని, ఈ తనిఖీల్లో పట్టుబడితే వాహనదారులకు 200 శాతం జరిమానా విధిస్తామన్నారు. అలాగే స్క్రాప్ (తుప్పు)కు వెళ్లిన వాహనాలు ఉంటే వాటి ఆర్సీ(రికార్డు)ను రవాణా శాఖ కార్యాలయంలో చూపించి రసీదు తీసుకోవాలని అన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా

కరకగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కాల్వకట్ల జాన్ బృందం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు కళాజాతా నిర్వహించారు. కంటి వెలుగు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, హరిత హారం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు రవి, వెంకన్న, గురవయ్య, హుస్సేన్, స్నేహ, కుమారి, బాలు, కరకగూడెం ఎంపీడీఓ కార్యలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఎపీఓ రామచంద్రరావు పాల్గొన్నారు.

కవలల దినోత్సవం

ములకలపల్లి: మండల పరిధిలోని జగన్నాథపురం, పాగళ్లపల్లి ఐసీడీఎస్ సెక్టార్‌ల పరిధిలో కవల పిల్లల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో, తిమ్మంపేట అంగన్‌వాడీ కేంద్రంలో కవల చిన్నారులు, తల్లిదండ్రులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేశారు. సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు సరస్వతి, సునిత, సంధ్య, రజని, బాలామణి, రాజేశ్వరి పాల్గొన్నారు.

ధ్వంసం చేయడం తగదు

అశ్వారావుపేటరూరల్: ఓ గిరిజన మహిళకు చెందిన ఇంటిని అటవీశాఖ అధికారులు ధ్వంసం చేయడం తగదని బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు మడకం ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని వినాయకపురం కాలనీ గ్రామానికి చెందిన దానవు పోచమ్మ అనే గిరిజన మహిళ గడిచిన పదిహేను ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇంటిని.. అటవీశాఖ అధికారులు ఫారెస్ట్ స్థలామని కూల్చివేయడం అన్యాయమని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జక్కుల చిన్ని, పెంటయ్య, దుర్గారావు, పృథ్వీ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

బూర్గంపాడు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత కోరారు. నకిరిపేట గ్రామంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండినవారు కంటిచూపు సమస్యలుంటే కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకుని వైద్యసేవలను పొందాలన్నారు. ఆరు నెలల పాటు అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెర్పా వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ బోళ్ల ఉమారాణి, వీరన్న, బోళ్ల వెంకన్న, బానోత్ సురేష్, సార య్య పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారిణి తన్మయి కోరారు. బుధవారం మండల పరిధిలోని గుంపెనలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో ఆమె గ్రామస్తులకు కంటి పరీక్షలు చేసి, కళ్లద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి పరీక్షలు చేయించుకునే వారు తమ వెంట ఆధార్‌కార్డును తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మె కొనసాగిస్తాం..

భద్రాచలంఅర్బన్: గిరిజన ఆశ్రమ హాస్టళ్లలో పనిచేస్తున్న డైలీ వేజ్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించే వరకు సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు తెలిపారు. హాస్టల్ వర్కర్లు ఐటీడీఏ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. 39 నెలలుగా వేతనాలు లేకుండా కార్మికులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. బకాయి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని విమర్శించారు. ధర్నాకు ముందు సీఐటీయూ కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి, హాస్టల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్, జిల్లా నాయకులు జలంధర్, ముత్తయ్య, లక్ష్మణ్ నాయక్, రామ, జయమ్మ, మంగమ్మ, యశోధ బాలరాజు జోడి లక్ష్మి, నాగమణి, రాములు, స్వరూప, భద్రమ్మ, అజిత తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు

- పంపిణీని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు
- ఇళ్ల వద్దకే వెళ్లి అందిస్తున్న పశువైద్యశాఖ సిబ్బంది
- వినియోగించుకోవాలని యజమానులకు సూచన



బూర్గంపాడు: నట్టల నివారణ మందు వేస్తున్న జెడ్పీటీసీ శ్రీలత తదితరులు



పినపాక: గొర్రెలకు నట్టల నివారణ మందు వేస్తున్న డాక్టర్ బాలకృష్ణ చౌహాన్

బూర్గంపాడు: నట్టల నివారణతోనే జీవాలు ఆరోగ్యంగా ఎదుగుతాయని మండల పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్ అన్నారు. ముసలిమడుగు గ్రామంలో మంగళవారం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేపట్టారు. కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ పొడియం ముత్యాలమ్మ, సర్పంచ్ కుర్సం వెంకటరమణ, పొడియం నరేందర్, చిన్న పుల్లయ్య, కుర్సం వెంకన్న, బట్టా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గుండాల: మేకలు, గొర్రెలకు రోగాలు రాకుండా ఉచితంగా వేసే నట్టల మందును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ముక్తి సత్యం అన్నారు. బుధవారం మండలంలోని ముత్తాపురం గ్రామంలో నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువైద్య సిబ్బంది గ్రామాలకు వస్తారని ఉదయం సాయంత్ర వేళల్లో ఇంటి వద్దనే ఉంటూ పశువులకు మందులు వేయించాలని సూచించారు. మండలంలో పశువైద్య సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పశువైద్యాధికారి కిరణ్ తెలిపారు. గొర్రెలు, మేకలు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రాము, మంగిలాల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పినపాక: తెలంగాణ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు మండలంలోని గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ చేస్తున్నామని పశువైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ చౌహాన్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బందగిరినగారం, బోటిగూడెం, మడతన కుంట, గ్రామాల్లో గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు గొర్రెలను పంపిణీ చేయడమే కాకుండా వాటి ఆరోగ్యానికి కావాల్సిన మందులను పంపిణీ చేస్తోందన్నారు. తొలి రోజు 218 గొర్రెలకు, 691 మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

పినపాక: మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ పరిధిలోని బీటీపీఎస్ ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పెంటన్నగూడెం వరకు సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగా కాంతారావు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో పినపాక నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ తెలంగాణకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి, ఆత్మ చైర్మన్ భద్రయ్య, రైతు బంధు సమితి కన్వీనర్ దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న రేగా కాంతారావు

మార్చి 1 నుంచి పగిడిద్దరాజు జాతర

గుండాల: మేడారం సమ్మక్క భర్త, అరెం వంశీయుడైన పగిడిద్దరాజు జాతర వచ్చే నెల 1వ తేదీ నుంచి యాపలగడ్డ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. జాతరకు సంబంధించి బుధవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటి రోజు బుధవారం పగిడిద్ద రాజును గుట్ట నుంచి దేవతలను తీసుకువస్తారు. అదే రోజు రాత్రి ఎదురిళ్ల కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. రెండో రోజు గురువారం సమ్మక్కను వనం గుట్ట నుంచి తీసుకరావడంతో నిండు జాతన మొదలౌతుందన్నారు. రాత్రి గంగాస్నానం, నాగవెల్లి నిర్వహించడం జరుగుతుందని, మూడో రోజు శుక్రవారం భక్తులు మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. ఈ మూడు రోజుల పాటు జాతర అత్యంత భక్తి శ్రద్ధలతో, గిరిజన సాంప్రదాయ పద్ధతిన నిర్వహిస్తారు. జాతరకు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొంటారు. ప్రతి ఏడాదీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అనంతరం పగిడిద్దరాజు-సమ్మక్క జాతర యాపలగడ్డలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కార్యక్రమంలో అప్పయ్య, ఇద్దయ్య, బుచ్చయ్య, సమ్మయ్య, కాంతారావు, రామారావు, బస్వయ్య, నాగయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపుపై వడ్డీరేట్లు పెంపు

చంద్రుగొండ: కేంద్రప్రభుత్వం చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లు పెంచినట్లు తపాలా శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి అన్నారు. మండలకేంద్రం చంద్రుగొండలోని ఉప తపాలా కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొదుపు పథకాలపై గ్రామాల్లో చేపట్టిన మేళాలు ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. తపాలా శాఖలో ఉన్న పథకాలను ప్రజలకు వివరించి, సదరు పథకాలను ప్రజలు ఉపయోగించుకునేలా కృషి చేస్తున్నామన్నారు. నమ్మకంగా, భద్రంగా ఉండే తపాలా శాఖలోనే తమ సొమ్మును ప్రజలు పొదుపు చేసుకోవాలని ఆయన సూచించారు. తపాలా కార్యాలయ సమీపంలోని ఇళ్లకు స్వయంగా వెళ్లిన ఆయన.. తపాలా సేవలను ప్రజలకు వివరించారు.



తపాలా సేవల కరపత్రాలు అందిస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి

ఆయుర్వేద వైద్య శిబిరం

దుమ్ముగూడెం: మండలంలోని కే రేగుబల్లి గ్రామంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఆర్లగూడెం వైద్యురాలు డాక్టర్ ఈసం ఉషారాణి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 121 మంది రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఆయుష్ విశిష్టతను తెలిపే ఆరోగ్యకరమైన కరదీపికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ.. ఆయుర్వేదంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఆయుర్వేద మందులు వాడటం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవని తెలిపారు. ఆయుర్వేదం మందులు వివిధ దీర్ఘకాలిక రోగాలను నయం చేస్తాయని చెప్పారు. కీళ్ల నొప్పులు, స్త్రీ సంబంధిత వ్యాధులు, వివిధ రకాల చర్మ వ్యాధులు, అజీర్తి, బీపీ, షుగర్ తోపాటు దగ్గు, జలుబు వంటి వ్యాధులకు ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో పారామెడికల్ సిబ్బంది కందుల వీరభద్రం, హెల్త్ సూపర్వైజర్ రాంబాయి, మరియు ఆశా కార్యకర్తలు సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పెన్షనర్ల దినోత్సవం



మాట్లాడుతున్న భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్

భద్రాచలంఅర్బన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రి సెంటర్‌లోని సంఘం కార్యాలయం వద్ద సంఘం అధ్యక్షుడు భూషణ్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎస్‌బీఐ మేనేజర్ ఎంఎస్ సుబ్రహ్మణ్యం, తెలంగాణ తొలితరం ఉద్యమకారులు, విశ్రాంత ప్రిన్సిపాల్ తిప్పన సిద్దులు, జిల్లా బాధ్యులు ఎన కె.నారాయణమోహన్ రావు, ఆనంద కుమార్, పి.లక్ష్మీనారాయణ, జి.భూపతిరావు, ఏటీఓ పి.విష్ణురావు, అకౌంటెంట్ శ్రీకాంత్‌లు పాల్గొని ప్రసంగించారు. జి.భూషణ్ రావుతో పాటు ఈ.వెంకన్న, హనుమంతరావు, ఎంఏ ఖాదర్, కె.మధు సుధన్ రావు, రామచంద్రరావు, తులసిదాసు, బడేమియా, సీహెచ్ నర్సింహారావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

అప్రెంటిస్‌షిప్‌పై అవగాహన

మణుగూరుటౌన్: ఈ నెల 24, 25 తేదీల్లో అప్రెంటిస్‌షిప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్ మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 24న మొదటి రోజున సింగరేణి ఇల్లెందు క్లబ్ కొత్తగూడెంలో వివిధ కంపెనీల డెలిగేట్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో సెంట్రల్ స్టేట్ హోల్డర్స్, ఇండస్ట్రీస్ రిప్రజెంటేటీవ్స్ హాజరు కానున్నట్లు తెలిపారు. వివిధ టెక్నికల్ ఎడ్యూకేషన్ అథారిటీస్తోపాటు జిల్లా కలెక్టర్‌లు హజరై ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అప్రెంటిస్ షిప్‌పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 25న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రభుత్వ ఐటీఐ రుద్రంపూర్, కొత్తగూడెంలో క్యాంపస్‌లో ఐటీఐ పూర్తిచేసిన విద్యార్థులకు అప్రెంటిస్ షిప్‌పై అవగాహణ కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో అప్రెంటీస్‌షిఫ్ డెలిగేట్స్‌తోపాటు ప్రభుత్వ ఐటీఐ కొత్తగూడెం, కృష్ణసాగర్, మణుగూరు కు చెందిన విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

ఆవులకు ఆవాసాలుగా..

అశ్వాపురం: మండల పరిధిలోని ఎలకలగూడెం గిరిజన గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పునాదులు ఆవులకు ఆవాసాలుగా మారాయి. ఎలకలగూడెంలో గ్రామంలో ప్రభుత్వం 30 డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయగా.. నిర్మాణం ప్రారంభించి పునాదుల స్థాయిలోనే అసంపూర్తిగా నిలిపివేశారు. ఏడాది కాలంగా ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించక పోవడంతో స్థానికులు ఇళ్ల పిల్లర్లకు ఆవులను కట్టివేస్తున్నారు. ఇలా ఆ పునాదులు ఆవులకు ఆవాసాలుగా మారాయి. ప్రభుత్వం, అధికారులు స్పందించి డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు. ఐటీడీఏ ఏఈ ప్రసాద్‌ను వివరణగా కోరగా.. బిల్లులు రావడంలేదనే కారణంతో కాంట్రాక్టర్ పనులు చేపట్టలేదని, ప్రస్తుతం నిధులు మంజూరు అవుతున్న నేపథ్యంలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.



పశువులకు ఆవాసాలుగా మారిన డబుల్ బెడ్రూం ఇళ్ల పునాదులు

ఉపాధి కల్పనకు అంగీకారం

మణుగూరురూరల్: మణుగూరు ఏరియా ఓసీ2లో ఓబీ వెలికితీత కాంట్రాక్టు సంస్థ దుర్గా ఇన్‌ఫ్రా ఓబీ కంపెనీ బాధ్యులు స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు అంగీకరించారని పగిడేరు ఎంపీటీసీ కుంజా కృష్ణకుమారి వెల్లడించారు. ఈమేరకు బుధవారం ఆమె మాట్లాడుతూ.. పగిడేరుకు చెందిన నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు అంగీకరించిన దుర్గా కంపెనీ మేనేజర్ బ్రిటిన్ పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ దామళ్ల దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి చేయూత

భద్రాచలంఅర్బన్: వాసవి క్లబ్ భద్రాచలం, భద్రాద్రి చాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్త ఆధ్వర్యంలో త్రివేణి స్కూల్లో 10వ తరగతి చదువుతున్న దుమ్ముగూడెంకు చెందిన కరి హరిచరణ్‌కు స్కూల్ ఫీజు నిమిత్తం రూ.25 వేల చెక్కును స్కూల్ ప్రిన్సిపాల్ జంగాల మంజులకు బుధవారం అందజేశారు. అంతర్జాతీయ సమన్వయకర్త, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ చెక్కును అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు రేపాక శ్రీనివాస్, నాళ్ళ సాయి చంద్, శ్రీరామ్ సునీల్, క్లబ్ సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షుడు చారుగుళ్ల వెంకట నాగభూషణం, బండారు కష్టయ్య, పద్మనాభుని శ్రీనివాస్, విద్యార్థి తండ్రి జై శంకర్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ వితరణ

చంద్రుగొండ: మండలంలోని శ్రీరాంపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎస్ఎంసీ సభ్యులు వితరణగా టీవీని బుధవారం అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి సత్తెనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. సాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రస్తుత తరుణంలో విద్యార్థులకు టీవీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ కృష్ణయ్య, ఉపసర్పంచ్ సుబ్బయ్య, సత్తి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాపారావు, రమేష్, చందులాల్, రామకృష్ణ, సీఆర్పీ శ్రీను పాల్గొన్నారు.

24 గంటలూ సరఫరా చేయాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డులోని సాగు చేస్తున్న రైతులకు 24 గంటలు విద్యుత్ సౌకర్యం కల్పించాలని భద్రాచలం విద్యుత్ శాఖ డీఈకి పట్టణ టీటీడీపీ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యను విద్యుత్ అధికారులకు వివరించారు. కూనవరం రోడ్డులోని సాగు చేస్తున్న పంటలకు ఆంధ్ర నుంచి విద్యుత్ సరఫరా అవుతుందని, కాని విద్యుత్ బిల్లులకు తెలంగాణలో చెల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొడాలి శ్రీనివాసరావు, షేక్ అజీమ్, కంభంపాటి సురేష్, కుంచాల రాజారాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బూత్ కమిటీ సమావేశాలు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో వివిధ కాలనీల్లో సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం బూత్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. పార్టీ పట్టణ కార్యదర్శి అకోజు సునిల్ కుమార్ ఆయా బూత్‌లలో పర్యటించి ప్రతి బూత్ స్థాయిలో సీపీఐ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. బూత్ స్థాయిలో ప్రజా సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు వెల్లడించారు. రాబోయే ఎన్నికల యుద్ధానికి సీపీఐ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ నాయకులు బల్లా సాయికుమార్, సింగ్ కోటి, కొలిపాక శివ, తిరుపతి, వాసు, నానిపల్లి శ్రీను, జీవన్, జయకర్, వెంకటే శ్వర్లు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఓవర్ లోడ్‌తో వెళ్తే జరిమానా తప్పదు

బూర్గంపాడు: పరిమితులకు మించి లోడ్‌తో వెళ్లే వాహనాలకు జరిమానాలు తప్పవని మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ తిరుపతి హెచ్చరించారు. బూర్గంపాడు మండల పరిధిలో బుధవారం ఆయన ఓవర్ లోడ్ వాహనాలను తనిఖీ చేసి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జామాయిల్, సుబాబుల్ కర్ర లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్లు పరిమితికి మించి లోడ్ వేసుకుంటున్నట్లు గుర్తించామన్నారు. ఇప్పటికైనా పరిమితికి లోబడే రాకపోకలు సాగించాలని సూచించారు.

ఐటీసీతో మరిన్ని సేవలు



విద్యార్థులతో మాట్లాడుతున్న ఐటీసీ ప్రతినిధులు

భద్రాచలం: ఐటీసీ పీఎస్‌పీడీ ద్వారా ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు, ఈ సేవలను మరింతగా విస్తృత పరచనున్నట్లు ఐటీసీ పీఎస్‌పీడీ చీఫ్ మేనేజర్ చెంగల్ రావు అన్నారు. ఇటీవల గోదావరి వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న సుభాష్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ఆయన, ఎంఎస్‌కే మేనేజర్ జయప్రకాష్‌లు శంకుస్థాపన చేశారు. త్వరగా పూర్తి చేయాలని సైట్ ఇంజనీర్ సుబ్బయ్యకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు వెంపటి ఉషారాణి, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల స్థలదాత పి.సరళ, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ ఎం.హైమా, ఎస్ఎంసీ సభ్యులు తులసి, గోపాలకృష్ణ, సరిత, తిరుపతమ్మ, నూకరత్నం ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి నడిపితే చర్యలు

అశ్వాపురం: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అశ్వాపురం ఎస్సై సముద్రాల జితేందర్ హెచ్చరించారు. మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో బుధవారం ఎస్సై జితేందర్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలు జరిగితే ఎందరో కుటుంబాలు ఇబ్బందులు పడతాయని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్వినియోగం చేస్తోంది..

అశ్వారావుపేటరూరల్: జాతీయ ఉపాధి హామి పథకానికి కేంద్రం సకాలంలో నిధులు ఇస్తుంటే.. వాటిని రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని బీజేపీ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రభారీ అమర్ సింగ్ పవార్ ఆరోపించారు. మండలంలోని కొత్త మామిళ్లవారిగూడెం పంచాయతీ ఊసిర్లగూడెం గ్రామంలో బుధవారం ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లు మార్చి సీఎం కేసీఆర్ తమ పథకాలుగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. అలాగే బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు బి.ప్రసాదరావు, మెట్ట వెంకటేష్, బండారు చంద్రశేఖర్, రాజేష్, డి.నరేష్, ఎస్‌వీటి కొండ, నిరంజన్‌దాస్, వెంకన్నబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

దుమ్ముగూడెం: అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఆదివాసీ గిరిజనుడు కుర్సం కృష్ణమూర్తిని ప్రభుత్వం ఆదుకోవాలని ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు డిమాండ్ చేశారు. బుధవారం బాధితుడిని కలిసి పరామర్శించి అగ్నిప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ షార్ట్‌షర్క్యూట్‌తో అగ్రిప్రమాదం సంభవించి ఇంట్లో ఉన్న వస్తువులతో పాటు నగదు, పత్తి, బంగారం అగ్నికి ఆహుతి అయ్యాయని, తద్వారా సుమారు రూ.10లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని అన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అండగా నిలబడి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మిచ్చా దుర్గారావు, తెల్లం వెంకటేష్, కొమరం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయాలి

అశ్వాపురం: మండల పరిధిలోని అమ్మగారిపల్లి గ్రామ పంచాయతీలోని కుమ్మరిగూడెం గ్రామంలో క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక యువకులు బుధవారం తహసీల్దార్ ఎంఎ రాజు, ఎంపీడీఓ వరప్రసాద్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, యువకులు మాట్లాడుతూ.. 2022 డిసెంబర్‌లో ప్రభుత్వం క్రీడా మైదానాల ఏర్పాటులో భాగంగా కుమ్మరిగూడెంలోనూ రైతు దగ్గర స్థలాన్ని క్రీడా మైదానాన్ని కేటాయించారన్నారు. ప్రస్తుతం క్రీడాకారులు అందులో ఆటలు ఆడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ కారణాలతో క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయకుండా స్థలాన్ని ఖాళీ చేయాలని అంటున్నారన్నారు. స్థలంపై సమగ్ర విచారణ జరిపి క్రీడా మైదానంను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాయం దుర్గాప్రసాద్, గద్దల శ్రీనివాసరావు, పర్శిక రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మోకాళ్ల రామారావు, యువకులు పాల్గొన్నారు.

ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవం

సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా మొదటి ఆవిర్భావ దినోత్సవాన్ని ఆయా ప్రాంతాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఎగురవేశారు. మండల కేంద్రాలతోపాటు మారుమూల పల్లెల్లోనూ ఆవిర్భావ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోరాట పంథాలో మార్పులు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బూర్జువా పార్టీలతో పొత్తుపెట్టుకోవడంపై ఇతర కమ్యూనిస్టు పార్టీలను విమర్శించారు. – సాక్షి నెట్‌వర్క్



చర్ల: పార్టీ పతాకావిష్కరణలో నినాదాలు చేస్తున్న నాయకులు



అశ్వారావుపేటరూరల్: కొత్త కావడిగుండ్లలో జెండా ఎగురవేస్తున్న నాయకులు



దమ్మపేట: మాట్లాడుతున్న పాల్వంచ డివిజన్ కార్యదర్శి రాము